క్లుప్తంగా

నేడు కుక్కలకు రేబిస్ టీకాలు

గణపవరం: గణపవరం పశుసంవర్ధకశాఖ పరిధిలోని గణపవరం, నిడమర్రు మండలాల్లోని పశువైద్య కేంద్రాల వద్ద ఈనెల 6వతేదీ గురువారం ప్రపంచ పశుసంక్రమిత వ్యాధుల దినోత్సవం (వరల్డ్ జునోసిస్ డే) సందర్భంగా కుక్కలకు ఉచిత రేబిస్ నివారణ టీకాలు వేస్తామని గణపవరం పశుసంవర్ధకశాఖ ఏడీ డీఎం నాయక్ తెలిపారు. గణపవరం, పిప్పర, నిడమర్రు, పెదనింద్రకొలను పశువైద్యశాలల్లో ఈ టీకాలు వేస్తామన్నారు. కుక్కల పెంపకం దారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

సోమబ్రహ్మం సేవలు స్ఫూర్తిదాయకం

దెందులూరు: పెరుగ్గూడెంతో పాటు మెట్ట గ్రామ శివారు ప్రాంతాల్లో విద్య, వైద్యం, ఆధ్యాత్మిక మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామాల ఐక్యతకు విశిష్టసేవలందించి ప్రజల మన్ననలు పొందిన పెరుగ్గూడెం వాసి యలమర్తి సోమబ్రహ్మం సేవలు స్ఫూర్తిదాయకమని అసెంబ్లీ మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ అన్నారు. బుధవారం గ్రామంలో ఆయన మామ సోమబ్రహ్మం సంస్మరణ సభకు ఆయన హాజరయ్యారు.

కీటక జనిత ప్రదేశాలపై దృష్టి సారిద్దాం



నీరు నిల్వ ఉన్న కుండీలను పరిశీలిస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

ఉంగుటూరు: కీటక జనిత వ్యాధులపై దృష్టి సారిద్దాం, సమష్టి భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని అరికడదాం అంటూ మెడికల్ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. బుధవారం డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా స్థానిక చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా. కె.ఎస్.వర్మ ఆధ్వర్యంలో డెంగీ నివారణ మాసోత్సవాలపై వైద్యసిబ్బంది అవగాహన కల్పించారు. వైవీ లక్ష్మణరావు మాట్లాడుతూ డెంగీ నివారణకు ప్రతి సచివాలయంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. లార్వా దశలోని అరికట్టాలని సూచించారు. చేబ్రోలులో గృహసందర్శనలు చేసి ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎ రత్నరాజ్యం,వీవీ నాగలక్ష్మి, హెచ్‌పీ సరోజిని, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజిషియన్ రోగులకు వరం



భీమడోలులోని శిబిరంలో రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

భీమడోలు: భీమడోలు పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న సురక్ష పథకంలో భాగంగా బుధవారం గుండుగొలను పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కె.శ్రీలక్ష్మీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 205 మందికి వైద్య సేవలందించారు. వారిలో గర్భిణులు 33 మంది, బాలింతలు 13 మందికి వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందించారు. ఈ సందర్భంగా విలేజ్ హెల్త్ కేంద్రం వద్ద వైద్య సిబ్బంది, రోగులకు కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేపై అవగాహన కల్పించారు. ఈనెల 16వ తేదీ వరకు కుష్టు వ్యాధి నిర్ధారణ సర్వేపై సంబంధిత సిబ్బంది నుంచి వివరాలు సేకరిస్తామన్నారు. గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ పరిధిలో 38 మంది కుష్టు వ్యాధి అనుమానితులుగా గుర్తించారన్నారు. ప్రాథమికంగా ఆ వ్యాధిని గుర్తించినట్లయితే నయం చేసుకోవచ్చునన్నారు. ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం రోగులకు వరమన్నారు. ఎంపీహెచ్‌ఈవో సీహెచ్ శ్రీనివాసరావు, ఏఎన్‌ఎంలు, ఆశవర్కర్లు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

పుట్టా బాబూరావుకు డాక్టరేట్



పుట్టా బాబూరావుకు డాక్టరేట్ ప్రదానం చేస్తున్న దృశ్యం

ఉంగుటూరు: నారాయణపురం అరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర అధ్యాపకుడు పుట్టా బాబూరావు డాక్టరేట్ అందుకున్నారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో గొండ్వానా విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో గణిత శాస్త్రంలో చేసిన పరిశోధనకు డాక్టరేట్ పట్టాను బుధవారం ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హాజరయ్యారని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టీకే విశ్వేశ్వరరావు తెలిపారు. అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది బాబూరావును అభినందించారు.

చిత్తశుద్ధితో సంక్షేమ పథకాల అమలు

ఉంగుటూరు: పేదలు ఆర్థికంగా ఎదగాలన్నదే సీఎం జగన్ లక్ష్యం అని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. బుధవారం ఉంగుటూరు మండలం బాదంపూడి, ఉప్పాకపాడులో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశాల్లో వాసుబాబు మాట్లాడుతూ సీఎం జగన్ దశాబ్దకాలం సీఎంగా పనిచేస్తే పేద ధనిక తారతమ్యం రాష్ట్రంలో తొలగిపోతుందని అన్నారు. అందుకోసమే ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటూనే రాజీ పడకుండా సంక్షేమ పథకాలన్నీ చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారన్న విషయం ప్రజలు గ్రహించాలని వాసుబాబు కోరారు. ఎల్లోమీడియాను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాలు కుట్రపన్నుతున్నాయని వాసుబాబు విమర్శించారు. సంక్షేమ పథకాలు ఏ కారణంచేతనైనా అందకపోతే వారికి లబ్ధి చేకూర్చేలా సురక్ష పథకాన్ని ప్రజల ముందుకు తీసుకువచ్చినట్టు వాసుబాబు వివరించారు. బాదంపూడి సమావేశానికి సర్పంచి కంకటాల పద్మలీల అధ్యక్షత వహించారు. ఎంపీటీసీ తప్పెట్ల వరలక్ష్మి, ఉప సర్పంచి దాసరి అప్పన్న, ఎంపీపీ గంట శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, వైసీపీ మండల కన్వీనర్ మరడ మంగరావు, మండల ప్రత్యేక అధికారి గుండవరపు వెంకటరమణ, తహసీల్దారు



బాదంపూడిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలులో మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

వెంకటరమణ, ఈవోపీఆర్డీ షంషుద్దీన్, ఉప్పాకపాడులో సర్పంచి నేదూరి అబ్బులు, ఉపసర్పంచి, ఎన్ఆర్ఈజీయస్ ఏపీఎం మల్లేశ్వరావు పాల్గొన్నారు.

స్వార్థపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ చంద్రబాబు

భీమడోలు: చంద్రబాబు స్వార్థపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిస్తాడని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. భీమడోలు గ్రామ సచివాలయం -1 వద్ద బుధవారం జగనన్న సురక్ష పథకం సమావేశం సర్పంచ్ పాము సునీతామాన్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో హామీలివ్వడం వాటిన్నింటినీ అధికారం చేపట్టిన తరువాత బుట్టదాఖలు చేయడం ఆయన నైజమన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ మాటకు కట్టుబడి పరిపాలన చేస్తున్నారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు 600 సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ముఖ్యంగా 11 సేవలకు సంబంధించి దరఖాస్తు చేస్తున్న 250 మందికి ధ్రువీకరణ పత్రాలను వాసుబాబు చేతుల మీదుగా అందించారు. అనంతరం 100 మొక్కలను నాటారు. మండల ప్రత్యేకాధికారి పి.విజయరాజు, ఎంపీపీ కనమాల రామయ్య, జెడ్పీటీసీ తుమ్మగుంట భవానీ రంగ, ఎఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల వైసీపీ కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, సచివాలయాల మండల కన్వీనర్ మద్దుల రాజా, ఎంపీడీవో సీహెచ్ పద్మావతిదేవి, తహసీల్దార్ ఎం.ఇందిరా గాంధీ, మండల ప్రధాన కార్య దర్శి రామకుర్తి నాగేశ్వరరావు, మండల సాగు సలహా అధ్యక్షుడు పసుపులేటి సత్యనారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దాల అప్పారావు, సొసైటీ డైరెక్టర్లు సవలం నాని, కిలపర్తి భాస్కరరావు, మండల స్థాయి అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హౌసింగ్ ఇంజనీర్ సతీష్‌కు అవార్డు



ఏలూరులో అవార్డును అందుకుంటున్న ఏఈ సీహెచ్ సతీష్

భీమడోలు: భీమడోలు మండల హౌసింగ్ ఇంజనీర్ సీహెచ్ సతీష్ ఉత్తమ అవార్డును బుధవారం అందుకున్నారు. ఏలూరులో గృహ నిర్మాణ సంస్థ 45వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని హౌసింగ్ శాఖలో ఉత్తమ సేవలందిస్తున్న వివిధ విభాగాలకు చెందిన అధికారులు, వర్క్ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బందికి సత్కరించారు. భీమడోలులో జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు 80శాతం పూర్తి చేసి జిల్లాస్థాయిలో ప్రథమ స్థానం సాధించేలా తన వంతు కృషి చేసిన ఏఈ సీహెచ్ సతీష్‌కు ఉత్తమ పనితీరు అవార్డును జిల్లా ఉన్నతాధికారులు అందించి సత్కరించారు. ఉత్తమ పనితీరుకు అవార్డును అందుకున్న సతీష్‌ను మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది అభినందించారు.

ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న సీఎం జగన్

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఉంగుటూరులో గడపగడపకు మన ప్రభుత్వం

ఉంగుటూరు: పారదర్శకంగా, ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న సీఎం జగన్‌కు, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలివాలని ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పిలుపునిచ్చారు. ఉంగుటూరులో 176వ రోజు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే వాసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుబాబు జగన్ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని అన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం జగన్ ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన సంక్షేమ పథకాలను ఆయన వివరించారు. అర్హులను గుర్తించి పథకాలు అందించాలని సచివాలయ ఉద్యోగులకు, అధికారులకు ఆయన సూచించారు. స్థానికుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, మండల కన్వీనర్ మరడ మంగరావు, ఎంపీటీసీ సచివాలయాల అధ్యక్షుడు పెనుగొండ బాలకృష్ణ, వీవర్స్ జిల్లా అధ్యక్షుడు దొంతంశెట్టి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు పాపారావుబాబ్జి, ఎంపీటీసీ సందక రాంబాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ కొండ్రెడ్డి సర్వేశ్వరరావు, చల్లాలమ్మ ట్రస్టీ బోర్డు మాజీ చైర్మన్ దూసనపూడి లక్ష్మీనారాయణ, నాయకులు రంగు వెంకటేశ్వరరావు, కోరాడ శివ, మండ రాజా సాగర్, కాలి మంగన్న, మారిశెట్టి సత్యనారాయణ, మహిళా మండల అధ్యక్షురాలు మంద జయలక్ష్మి, ఆర్ఐ శ్రీనివాసరావు, విద్యాశాఖాధికారి 2 శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి గిరిధర్, పత్తిపాటి దుర్గం, బావన సూరిబాబు పాల్గొన్నారు.



ఉంగుటూరులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

ఉపాధ్యాయులు బోధనపై దృష్టి సారించాలి

గణపవరం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అందించిన జగనన్న విద్యాకానుక కిట్లు (జేవీకే)కు సంబంధించి విద్యార్థుల వేలిముద్రల సేకరణ కార్యక్రమం చివరి దశకు చేరుకుంది. గణపవరం, నిడమర్రు మండలాల పరిధిలో ఈకార్యక్రమం దాదాపు 85 శాతం వరకు పూర్తవగా, రెండు రోజుల్లో నూరుశాతం అథంటికేషన్ పూర్తి చేయడానికి విద్యాశాఖ చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా గణపవరం, నిడమర్రు మండలాల ఎంఈవోలు పుచ్చల శేషు, కె.రాంబాబు, గొర్రెల బాలయ్య ఆయా పాఠశాలలను సందర్శించి వేలిముద్రల సేకరణ జరుగుతున్న తీరును పరిశీలిస్తున్నారు. గణపవరం, నిడమర్రు మండలాల పరిధిలోని 17 ఉన్నత పాఠశాలలు 10 ప్రాథమికోన్నత పాఠశాలలు, 80 ప్రాథమిక పాఠశాలల్లో జీవీకే వేలిముద్రల సేకరణ సాగుతుంది. 90శాతం పాఠశాలలు నూరుశాతం పూర్తిచేయగా, మిగిలిన పాఠశాలల్లో పిల్లల వేలిముద్రలు క్యాప్చర్ కాకపోవడం, మిస్‌మ్యాచింగ్ సమస్యల కారణంగా విద్యార్థుల తల్లుల వేలిముద్రలు సేకరిస్తున్నారు. వివిధ కారణాలతో కార్యక్రమం పూర్తిచేయడం ఆలశ్యమవుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఈనెల 6వతేదీ సాయంత్రానికి కార్యక్రమం పూర్తిచేయడానికి ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు కృషి చేస్తున్నారు.



బువ్వనపల్లి పాఠశాలలో వేలిముద్రల నమోదును పరిశీలిస్తున్న ఎంఈవో రాంబాబు

ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు వినియోగించుకోవాలి

గణపవరం: ప్రభుత్వం పేదల వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని, దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిప్పర పీహెచ్‌సీ వైద్యాధికారిణి కె.ప్రియాంక అన్నారు. బుధవారం గణపవరం మండలం చిలకంపాడు గ్రామంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, కిశోర బాలికలను పరీక్షించి మందులు ఇచ్చారు. మంచానికి పరిమితమైన రోగులకు వారి ఇంటి వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. సుగర్, బీపీ పరీక్షలుచేసి మందులు అందజేశారు. ఆయా గ్రామాల్లో ఫ్రైడే, డ్రైడే కార్యక్రమం, డెంగీ, మలేరియా అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చుక్కా అప్పారావు, ఎంపీటీసీ సభ్యుడు పి.వెంకటనారాయణ, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



చిలకంపాడులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డా.ప్రియాంక

అర్హులందరికీ పథకాల లబ్ధి అందించడమే లక్ష్యం

పెదవేగి : అర్హులందరికీ పథకాల లబ్ధి అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. పెదవేగి మండలం అమ్మపాలెం గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి అధ్యక్షతన ఘనంగా ప్రారంభించారు. జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌బాబు, కొప్పాక సొసైటీ అధ్యక్షుడు చళ్ళగొళ్ల వెంకటేశ్వరరావు(భూస్వామి) మాట్లాడుతూ ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తారని తెలియజేశారు.

పెదవేగిలో...

జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం పెదవేగిలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అర్హులకు ధ్రువపత్రాలను అందించారు. ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా 632 ధ్రువపత్రాలు అర్హులకు పంపిణీ చేశారు. అనంతరం జగనన్న లేఅవుట్, ఆర్అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా 100 మొక్కలు నాటి, ట్రీగార్డ్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ, సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించడమే లక్ష్యంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సుపరిపాలనను అందిస్తున్నారని అన్నారు. అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో రాష్ట్రంలో జూలై 1 నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలు ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఇచ్చిన ప్రతి మాట నిలబెట్టుకున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో మీకు లబ్ధి చేకూరిందని భావిస్తేనే, అబ్బయ్యచౌదరి మేలు చేశాడని భావిస్తేనే ఓటు వేయాలని బహిరంగంగా ప్రజలను ఆయన కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ పెనుమాల విజయ్ బాబు, ఎంపీపీ తాతా రమ్య, అమ్మపాలెం సర్పంచ్ దేవరపల్లి ఏసుమరియమ్మ, ఎంపీటీసీ యర్రా అనురాధ, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ చందు వెంకట సుబ్బారావు, పార్టీ నాయకులు పరసా శివయ్య, జీవీ చంద్రశేఖర్, జాపిన సత్తిబాబు, యర్రా కోటేశ్వరరావు, సచివాలయ మండల కన్వీనర్ కేశన సతీష్, సొసైటీ అధ్యక్షులు, తహసీల్దార్ ఎం నాగరాజు, ఎంపీడీఓ జి రాజ్‌మనోజ్, ఈవోపీఆర్డీ, బీ శ్రీనివాసు, ఏపీఎం బి శరత్‌బాబు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



అమ్మపాలెం అర్హులకు ధ్రువపత్రాలు అందజేస్తున్న అబ్బయ్యచౌదరి, స్థానిక నాయకులు

జగనన్న సురక్ష పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

పెదపాడు: జగనన్న సురక్ష పథకంలో ప్రభుత్వం ఇంటిముందుకే వచ్చి వివిధ రకాల సర్టిఫికెట్లు అందిస్తోందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ తెలిపారు. పెదపాడు మండలంలోని అప్పనవీడులో జగనన్న సురక్ష పథకంలో భాగంగా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలో సర్టిఫికెట్లను దరఖాస్తుదారులకు అందించారు. చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామ సచివాలయాల ద్వారా అనేక పథకాలను ప్రజల ఇంటి ముందుకే వచ్చి అందిస్తోందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏఎంసీ అధ్యక్షుడు అప్పన ప్రసాద్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపీచంద్ర దుర్గాప్రసాద్, వైఎస్ ఎంపీపీ అప్పన పద్మావతి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిన్నాల ఝాన్సీ, ఎంపీటీసీ బుద్దే రామసీత, తహసీల్దార్ జీ విజయ్‌కుమార్‌రాజు, ఎంపీడీవో ఎస్ నిర్మలజ్యోతి, సంబంగి శ్రావణ్‌కుమార్, బత్తుల ఏసురాజు పాల్గొన్నారు.



అప్పనవీడులో జగనన్న సురక్ష పథకంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ

వేధింపుల కేసుల్లో భూ సమస్యలే అధికం



డీఎస్పీ అశోక్‌కుమార్‌గౌడ్

పెదవేగి : గ్రామీణ ప్రాంతాల్లో నమోదవుతున్న కులం వేధింపుల కేసుల్లో భూ సంబంధ సమస్యలే అధికమని నూజివీడు డీఎస్పీ ఈడా అశోక్‌కుమార్‌గౌడ్ అన్నారు. పెదవేగి పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు విషయమై విచారణకు వచ్చిన ఆయన మాట్లాడుతూ కులం వేధింపుల కేసుల్లో ఎక్కువగా స్థల వివాదాల సమయంలో జరిగే గొడవలే ఉంటున్నాయన్నారు. మరి కొన్ని ఘటనల్లో జరిగిన విషయాన్ని పక్కన బెట్టి, లేని విషయాన్ని బయటకు తీస్తూ కులం పేరుతో దూషించినట్లు, దాడులకు తెగబడినట్లుగా ఫిర్యాదు చేస్తున్నట్లుగా కొన్ని కేసుల్లో స్పష్టమవుతోందని ఆయన చెప్పారు. ఇది సరైన విధానం కాదని, వాస్తవాలను వక్రీకరించి, ఫిర్యాదులు చేసుకోవడం సరి కాదని ఆయన పేర్కొన్నారు. కొన్ని కేసుల్లో ఇరుపక్షాలు కోర్టులో వివాదాలు నడుస్తున్న సమయంలో అవగాహన లోపంతో చట్టాన్ని వారి చేతుల్లోకి తీసుకోవడం నేరమని హెచ్చరించారు. వాస్తవాలను వక్రీకరించి, కేసులను పక్కదోవ పట్టించే వారిపై చర్యలు ఉంటాయని డీఎస్పీ స్పష్టం చేశారు. పెదవేగి ఎస్సై ఎం.లక్ష్మణ్ ఉన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

పెదపాడు: సత్యవోలులో అధికారులు దాడి చేసి రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ ప్రమోద్‌కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదపాడు మండలంలోని సత్యవోలు వైపునకు పీడీఎస్ రైస్ తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో విజిలెన్స్ అధికారులు వాహనాన్ని వెంబడించారు. షణ్ముక సాయి కృష్ణా ట్రేడర్స్ పేరుగల రైస్‌మిల్ వద్ద ఆగడంతో రైస్‌మిల్లులోను పక్కనే ఉన్న గోడౌన్‌లోను తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో రూ. 9వేల విలువైన పీడీఎస్ బియ్యాన్ని రూ. లక్ష విలువైన వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిత్యావసర వస్తువుల చట్టం ప్రకారం బూర్ల రాజశేఖర్, చిన్ని బంగారాయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శునకాలకు రేబిస్ టీకాలు

భీమడోలు: వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా ఈనెల 6వ తేదీ గురువారం శునకాలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్‌ను అన్ని ప్రభుత్వ వెటర్నరీ ఆసుపత్రుల్లో వేస్తారని భీమడోలు పశుసంవర్థక శాఖ ఏడీ ఇ. సాయి రమేష్ బుధవారం తెలిపారు. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4 గంటలకు భీమడోలు, ఉంగుటూరు, ద్వారకాతిరుమల మండలాల్లో వెటర్నరీ ఆసుపత్రుల్లో ఉచితంగా రేబిస్ టీకాలు వేస్తామన్నారు. శునకాలను ఆసుపత్రులకు తీసు కుని వచ్చి విధిగా టీకాలు వేయించుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి పరామర్శ

దెందులూరు: మండలంలో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి బుధవారం పర్యటించారు. ఇటీవల పలువురు పార్టీ నాయకులు మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. మేధినరావుపాలెంలో అంగడాల మహాలక్ష్మి ఇటీవల మృతి చెందారు. మహాలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, మాజీ సర్పంచ్ అంగడాల సీతారావమ్మ, ఎంపీటీసీ అంగడాల వెంకటేశ్వరరావు, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు మేడికొండ రాజా, తేరం ప్రసాద్, నాయకులు, కార్యకర్తలున్నారు. పోతునూరులో ఇటీవల మృతి చెందిన లింగాల సూర్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ ఐటీ విభాగం జిల్లా చైర్మన్ గూడపాటి పవన్‌కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, సర్పంచ్ బోదుల స్వరూప్, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, నాయకులు తలారి రామకృష్ణ, బత్రాజు సత్యనారాయణ, బుద్ధా అర్జున, కార్యకర్తలు ఉన్నారు.

జన జాగృతి సభపై విస్తృత ప్రచారం

పెదవేగి : ఎస్సీ వర్గీకరణ సాధనకు కలిసికట్టుగా పోరాడాలని కూచింపూడి సర్పంచ్ సొంగ ప్రవీణ్ అన్నారు. పెదవేగి మండలం కూచింపూడిలో బుధవారం జన జాగృతి సభపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈనెల 7న మాదిగ జన జాగృతి సభ నిర్వహిస్తున్నట్టు ఏలూరు జిల్లా ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు గొట్టేటి స్టాలిన్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య హాజరుకానున్నారని చెప్పారు. మాదిగ జన జాగృతి సభను విజయవంతం చేయాలని కూచింపూడి, న్యాయంపల్లి గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ఎస్ స్టాలిన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ పలివెల చంటి మాదిగ పర్యటించి విస్తృత ప్రచారం చేశారు. ఎంఆర్‌పీఎస్ నాయకులు కూచింపూడి సర్పంచ్ ప్రవీణ్‌ని మర్యాద పూర్వకంగా కలిశారు. సొంగాపోతురాజు, సొంగా ప్రవీణ్, దేవరపల్లి బాబురావు ,గురుందిపల్లి సుబ్బారావు, దేవరపల్లి కుటుంబరావు, దేవరపల్లి మూర్తి రాజు ,కలపాల కొండయ్య పాల్గొన్నారు .

నిధుల దుర్వినియోగంపై విచారణ చేస్తా

దెందులూరు: దెందులూరు గ్రామ పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై గ్రామానికి చెందిన చిలికే చంద్రశేఖర్ జగనన్నకు చెబుదాం 1920కు నెల క్రితం ఫిర్యాదు చేస్తే అధికారులు విచారణ నిర్వహించకుండా ఫిర్యాదును క్లోజ్ చేయడంపై బుధవారం దెందులూరు వైఎస్సార్ సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దెందులూరు ఏఎంసీ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ నేత పులిపాటి శ్యామలాదేవి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అధికారులు ఒక పార్టీకి అనుకూలంగా వ్యవహరించడం క్షమించరాని విషయమని దీనిపై ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఫిర్యాదుదారుడు చిలికే చంద్రశేఖర్ మాట్లాడుతూ దెందులూరు పంచాయతీలో నిధుల దుర్వినియోగంపై ఆధారాలున్నాయన్నారు. మళ్లీ ఇదే అంశంపై జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేశానన్నారు. చిలికే చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుపై త్వరలో దెందులూరు పంచాయతీలో విచారణ చేపడతామని జిల్లా ఇన్‌చార్జి పంచాయతీ అధికారి చంద్రశేఖర్ అన్నారు. నిధులు దుర్వినియోగం ఫిర్యాదుపై విచారణ చేపట్టకపోవడం తనకు తెలియదని, స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై విచారణ నిర్వహించాల్సిందేనన్నారు.

పేకాట స్థావరంపై దాడి

పెదవేగి : పేకాట స్థావరంపై దాడి చేసిన పోలీసులు తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై ఎం లక్ష్మణ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం విజయరాయి జంగాల కాలనీలో మంగళవారం రాత్రి ఎస్ఈబీ పోలీసులకు పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో స్థావరంపై దాడి చేసి 9 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.72,518 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై చెప్పారు.